AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

**Cir.No.01/2021/SP/TS** **తేది: 09-01-2021**

**అఖిల భారత అధ్యక్షుల వారి నూతన సంవత్సర శుభాకాంక్షలు మరియు వార్షిక సమావేశ ఆహ్వానం.**

ఆత్మీయ సాయి సోదర సోదరీ మణులకు,
సాయిరాం!

నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందాన్ని శాంతిని తీసుకురావాలని ప్రార్థిస్తూ, అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు.

ఈ నూతన సంవత్సరం ప్రియాతి ప్రియమైన స్వామివారి శతజయంతి వేడుకల నిర్వహణ ప్రణాళిక సిద్ధం చేయుటకు నాంది పలకాలి. శ్రీ సత్యసాయి సేవా సంస్థలలో మరియు వ్యక్తిగతంగా మన ప్రవర్తన, మనం చేసే కార్యక్రమములు / పనులు స్వామి వారి ప్రేమకు, దివ్యత్వాన్ని అద్దం పట్టే విధంగా ఉండాలి.

ఈ దిశలో భాగంగా, పరమ పవిత్రమైన మకర సంక్రాంతి 14 జనవరి 2021 పర్వ దినాన రాత్రి 7:00 గంటల నుండి 08:30 వరకు వార్షిక సమావేశం ఆన్-లైన్ లో నిర్వహించ బడును.

భగవాన్ బాబా వారు 22 నవంబర్ 1969 నాడు ఇచ్చిన ఈ క్రింది ఆదేశము అనుసరించి ఈ సమావేశ నిర్వహణ తేదీ నిర్ణయించబడినది.

- రెండవ పేజీ

*"శ్రీ సత్యసాయి సేవా సంస్థలలో సమితులు, మహిళా విభాగము, ఇతర విభాగములు తమ తమ వార్షిక కార్య కలాపాలు ఉత్తరాయణ పుణ్యకాలం అనగా మకర సంక్రాంతి పవిత్ర పుణ్యకాలంలో ప్రారంభింపవలెను (సాధారణంగా జనవరి 14 నాడు). క్రితం సంవత్సరం వార్షిక నివేదికలు మరియు సంస్థాగత నూతన కార్యవర్గం ( అవసరాన్ని బట్టి) జిల్లా / రాష్ట్ర కార్యాలయాలకు జనవరి 14 వరకు చేరవలెను."*

సమితి స్థాయిలోని అందరు కో-ఆర్డినేటరులు, కన్వీనర్, జిల్లా మరియు రాష్ట్ర బాధ్యులు అందరూ ఈ ఆన్-లైన్ సమావేశంలో తప్పక పాల్గొనేలా ప్రోత్సహించగలరు, దీనికి సంబంధించిన ‘లింక్’ వాట్సాప్ ద్వారా మీకు పంపబడును.

స్వామి వారి శతజయంతి వేడుకలు శ్రీవారు నచ్చినట్లు, మెచ్చునట్లు నిర్వహించేలా స్వామివారు మనలను అందరినీ ఆశీర్వదించాలని మనస్పూర్తిగా ప్రార్థిస్తూ, సమావేశంలో మీరందరూ తప్పక పాల్గొంటారని ఆశిస్తున్నాను.

సదా సాయి సేవలో,
నిమేష్ పాండ్య,
అఖిల భారత అధ్యక్షులు.

ముఖ్య గమనిక : అందరు జిల్లా / కార్య నిర్వాహక అధ్యక్షులు ఈ విషయాన్ని సమితి కన్వీనర్, కో-ఆర్డినేటరులకు చేరవేసి తప్పక అందరూ పాల్గొనేలా ప్రోత్సహించగలరు.

ప్రేమతో,
సదా సాయి సేవలో,

పి.వెంకట్రావ్